రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

# <u>అబద్ధాల ప్రచారంలోని కుట్ర బహిర్గతం అయ్యింది</u>

**అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

సత్యానికీ, అసత్యానికీ మధ్య మౌళిక బేధం ఉన్నది. నిజం ఐక్యంగా ఉంటుంది. అసత్యంలో చాలా విబేధాలు ఇమిడి ఉంటాయి. అందువలన అది కుప్పకూలిపోతుంది. 2002 నాటి గుజరాత్ కల్లోలాల విషయంలో నరేంద్ర మోడీ గారి ప్రత్యర్థులు అబద్దాల రూపంలో చేపట్టిన ప్రచారానికి ఇప్పుడు అదే గతి పట్టింది.

భారత చరిత్రలో, 2002 నాటి గుజరాత్ కల్లోలాలు ఒక బాధాకరమైన సంఘటన. సబర్మతి ఎక్స్‌ప్రెస్ ను తగలబెట్టడం, ఆ తరువాత జరిగిన కల్లోలాలలో ఎందరో ప్రాణాలు కోల్పోవడం, చాలా మందికి గాయాలకు లోనవడం, పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగాయి.

దురదృష్టవశాత్తూ, శ్రీ నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వంపై, అదే ఆ కల్లోలాల వెనుక జరిగిన కుట్రకు బాధ్యులంటూ, అభియోగం వచ్చింది. కానీ నిజం మరోలా ఉన్నది. ఆ సందర్భంలో నివారణ చర్యల్లో భాగంగాను, నేరారోపణపై అదుపులోకి తీసుకోబడిన వారి సంఖ్య, 1,00,488 మంది. ఇది మనదేశంలో ఇప్పటివరకు జరిగిన ఏ మత కల్లోలాల్లోనయినా జరిగిన అరెస్టులకంటే చాలా ఎక్కువ. ఈ కల్లోలంలో ఏ ఇతర కల్లోలంకంటేకూడా ఎక్కువ మంది పోలీసు కాల్పుల్లో చనిపోయారు. ఇది పోలీసులు కుమ్మక్కయ్యారనే ఆరోపణను త్రిప్పికోడుతున్నది. మొత్తం 4272 కేసులను నమోదు చేసారు. వీటిలో 1168 కేసుల్లో తీర్పులు వెలువడ్డాయి, వందలాది మందికి శిక్షలు పడ్డాయి. ఈ కేసులన్నింటిలో ఎక్కువభాగాన్ని గుజరాత్ పోలీసులు చేపట్టడం విశేషం.

మొట్ట మొదటి సారిగా 2006లో, అంటే కల్లోలాలు జరిగిన నాలుగేండ్ల తరువాత గుజరాత్ పోలీసులు నేరారోపణకు లోనైన వారితో కలిసి కుట్ర పన్నుతున్నారు, అనే ఆరోపణ చేసారు. సుప్రీం కోర్టు నియమించిన ప్రత్యేక పరిశోధక బృందం (ఎస్.ఐ.టి.) కి తొమ్మిది పెద్ద కేసులను అప్పచెప్పారు. ఆ బృందానికి గతంలో సి.బి.ఐ. కి డైరెక్టరుగా వ్యవహరించిన డాక్టర్ ఆర్.కె. రాఘవన్ గారు అధ్యక్షత వహించగా, గుజరాత్ కేడరుకు సంబంధం లేని అధికారులు దానికి సభ్యులుగా వ్యవహరించారు. ఎస్.ఐ.టి. ఆ కేసులను విచారించి మరి కొందరిని అదుపులోకి తీసుకొన్నది, గుజరాత్ పోలీసులు

నమోదు చేసిన చార్జిషీట్లలో కొద్దిపాటి మార్పులను మాత్రమే చేసింది. సుప్రీం కోర్టు ఎస్.ఐ.టి. నమోదు చేసిన ఆ చార్జిషీట్లను ఆమోదిస్తూ, దాని నిస్పాక్షిక వైఖరిని ప్రశంసించింది.

ఎస్.ఐ.టి. నమోదు చేసిన నివేదికల్లో ఏక్కడా కల్లోలాలలో శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రమేయముగానీ, లేక అతని ప్రభుత్వం యొక్క ప్రమేయముగానీ ఉన్నట్టు సాక్ష్యాలు లేనందున, శ్రీమతి జాకియా జాఫ్రి గారు 8/6/2006 తేదీన మరో పిర్యాదును నమోదు చేసారు. ముఖ్య మంత్రిగారు, ఇతర 63 మందితో కలిసి రాజ్యాంగ విశ్చిన్నతకోసం కుట్ర పన్నారనీ, తద్వారా రాష్ట్రంలో కల్లోలాలు సృష్టించాలని మరో మహాకుట్ర పన్నారనీ ఆమె దానిలో ఆరోపించింది. దీనికి మూడేండ్ల క్రితం, అంటే 2003లో ఆమె నానావతి కమిషన్ కు ఇచ్చిన సమాచారంలో ఈ ఆరోపణలు ఏవీ లేవు. ఆ పిర్యాదులో చేసిన ఆరోపణల్లో చాలా వరకు అబద్ధాలు. ఆమె పిర్యాదులో కీలకమైన అంశం ఏమిటంటే, దివంగత శ్రీ హిరెన్ పాండ్యగారు, అప్పటి పోలీసు సూపెరిండెంట్ గా వ్యవహరిస్తున్న శ్రీ సంజీవ్ భట్టు గారు పాల్గొన్న, గాంధీనగర్ లోని ముఖ్య మంత్రి గారి ఇంట్లో 27/2/2002 జరిగిన సమావేశంలో, హిందువులకు వారి కోపోద్వేగాలను ప్రదర్శించేందుకు అవకాశం కల్పించాలని ముఖ్య మంత్రి పోలీసు అధికారులకు సూచించారనేది. దివంగత హిరెన్ పాండ్య గారు ఆ సమయానికి గాంధీనగర్ లో కాకుండా అహ్మదాబాదులో ఉన్నారని ఫోను రికార్డుల ద్వారా తెలుసుకొన్న తరువాత ఈ ఆరోపణను ఆమె ముందుకు తీసుకెళ్ళలేదు. ముఖ్య మంత్రితో జరిగిన ఆ సమావేశంలో పాల్గొన్న ఎనిమిది మంది పోలీసు అధికారులనూ ఎస్.ఐ.టి. విచారించింది. సంజీవ్ భట్టు ఆ సమావేశంలో లేరని, అప్పుడు ముఖ్య మంత్రి గారు అటువంటి ప్రకటనలు ఏవీ చేయలేదనీ ఎస్.ఐ.టి. నిర్ణయానికి వచ్చింది. సంజీవ్ భట్టు గారు ఆ సమయంలో అహ్మదాబాదులో ఉన్నట్టు రికార్డులు సూచిస్తుంటే, కొన్ని సంవత్సరాల తరువాత అతను తను ఆ సమయంలో గాంధీనగర్ లో ఉన్నానని సాక్ష్యాలు సృష్టించడానికి కొందరితో కలిసి ప్రయత్నిస్తున్నట్టు బహిర్గతం అయ్యింది. సుప్రీం కోర్టు 27/11/2007 నాడు ఈ విషయాన్ని కూడా పరిశోదించాలని ఎస్.ఐ.టి. ని ఆదేశించింది. దానికనుగుణంగా ఎస్.ఐ.టి. కుట్రపన్నిన వారుగా ఆరోపణలో పేర్కొనబడిన 63 మందినీ విచారించింది. వారు తొమ్మిది గంటల పాటు ముఖ్య మంత్రిని కూడా విచారించారు. ప్రతి సంబంధిత సాక్షిని కూడా విచారించి, ఆ తరువాత ఆ బృందం సుప్రీం కోర్టుకు 24/4/2011 నాడు సమర్పించిన నివేదికలో కల్లోలాల్లో శ్రీ నరేంద్ర మోడీ గారికి వ్యతిరేకంగా ఎటువంటి సాక్ష్యాలూ లేవని తెలిపింది. దానితో తృప్తి చెందని ఆమె అమికస్ క్యూరీని నియమించాలని కోరింది, అతను 25/4/2011 నాడు తన అభిప్రాయాన్ని తెలిపారు. కానీ ఈలోపే 12/4/2011 నాడు సి.ఆర్.పి.సి. సెక్షన్ 173 క్రింద ఎస్.ఐ.టి.ని తమ నివేదికను మేజిస్ట్రేటు కోర్టులో నమోదు చేయవలసినదిగా కోరడం జరిగింది. ఎస్.ఐ.టి. కి అమికస్ క్యూరీగారి నివేదికను కూడా పొందే

అవకాశం ఉండెను. అప్పటినుండి మేజిస్ట్రేటు గారు అన్నీ సాక్ష్యాలను, ఆరోపితురాలి నిరసన పిర్యాదులను పరిశీలించి, వాదనలను క్షుణ్ణంగా విని, ఇప్పుడు శ్రీ నరేంద్ర మోడీ గారి పై కేసును మూసివేయడానికి నిర్ణయించారు. నిజందే పైచేయి అయ్యింది. ముఖ్య మంత్రిని నేరస్తుడిగా చిత్రీకరించేందుకు చేసిన కుట్ర బహిర్గతం అయ్యింది.

పైన పేర్కొన్న నిజాలు కొన్ని తిరుగులేని ఆలోచనలకు దారితీస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీగానీ, దానికి తొత్తులుగా వ్యవహరించిన ప్రభుత్వేతర సంస్థలు (ఎన్.జి.ఒ. లు)శ్రీ నరేంద్ర మోడీ గారిపై చేసిన రాజకీయ పోరాతమలో విఫలంఅయ్యారు. వారు సి.బి.ఐ. ని, ఎస్.ఐ.టి.ని వాడుకొనేందుకు ప్రయత్నించారు, అతనిని కించపరచడానికి కోర్టుల్లో పిర్యాదుల ద్వారా, పత్రికలు, ప్రసారాల ద్వారా ప్రచారం చేసారు. ఇవన్నీ ఫలితాలను సాధించలేక పోయాయి. ముందుకు తెచ్చిన ఆ అభాద్దాలలో చాలా వెలుతులు వెలుగులోకి వచ్చాయి. కొందరితో కూడిన అధికారుల బృందం, ప్రభుత్వేతర సంస్థలు, కాంగ్రెస్ యొక్క ఈ వ్యూహానికి సారధ్యం వహించాయి. వారు సాక్ష్యాలను తారుమారు చేసారు. అభాద్ధాలను నిజాలుగా ప్రకాసింపజేసేందుకు కొన్ని వెబ్ సైట్లు స్టింగు వ్యవహారాలు నిర్వహించాయి.

ప్రతికూల పరిస్థితుల్లో శ్రీ నరేంద్ర మోడీ గారు రాజకీయంగా బలపడుతారు. ఆయన చిత్రవధ చేయగలిగిన గుంపును ఎదుర్కొన్నారు. ఆయన దృష్టిని మరల్చడానికి చేసిన ప్రయత్నాలను పట్టించుకోలేదు. ఆయన తన ప్రధమ లక్ష్యం అయిన గుజరాత్ అభివృద్ధిని వీడలేదు, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను కొనసాగించడంలో సఫలతను పొందారు. ఇవే ఆయన 2002, 2007, 2012లలో జరిగిన రాష్ట్ర ఎన్నికల్లో విజయపధానికి సోఫానాలు అయ్యాయి. చివరుకి, ఆయన ప్రజాదరణకు, ఎస్.ఐ.టి. నివేదికకు అనుగుణంగా శ్రీ నరేంద్ర మోడీకి నేరవిముకటిన్ని కల్పిస్తూ ఇచ్చిన న్యాయ తీర్పు తోడయ్యింది, అతనికి వ్యతిరేకంగా తప్పుడు సాక్ష్యాలను సేకరించే ప్రయత్నం చేసిన వారిని నిందించింది. అలా, ఆయన ఇప్పుడు 2014 ఎన్నికల ప్రచారానికి మచ్చ లేకుండా వెళ్ళగలరు. చట్టపరంగా నిరూపితమైన సాక్ష్యాలను, ప్రచారం ద్వారా ఎప్పటికీ తుడిచిపెట్టలేరు.

✻✻✻✻✻✻